మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 133 | 09 గురువారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


### హరీష్‌కు వాటా దక్కక పోవడంతో...
# ఇప్పుడు విమర్శలా

- మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని
- వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
- నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూమలుపై నిందలు
- మండిపడ్డ మంత్రి పొంగులేటి




హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):

నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. ...మిగతా 2 లో...



### ఐదో రోజూ కొనసాగిన
# బుల్ రన్...
### భారీగా పెరిగిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ భారీ లాభాలతో దూసుకుపోయాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గడం, దేశీయంగా స్థిరమైన విధాన నిర్ణయాలు వెలువడటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు బలమైన లాభాలను నమోదు చేశాయి.బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 2,946.32 పాయింట్లు పెరిగి 77,562.90 వద్ద స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ 873.70 పాయింట్లు లాభపడి 23,997.35 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా, ఇరాన్‌పై దాడిని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం మార్కెట్లకు కలిసొచ్చింది. ...మిగతా 2 లో...



### ఐదు రాష్ట్రాల ఎన్నికల
# తరవాత ఫోకస్

- ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు
- నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలి పారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. ...మిగతా 2 లో...



# ఇరాన్‌లో పాలన మారింది...
## ఇక కలిసి పనిచేస్తాం: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అత్యంత ఫలవంతమైన రీతిలో పాలన మార్పు జరిగిందని, ఆ దేశంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు.ఇరాన్ ఇకపై యురేనియం శుద్ధి చేయదని ట్రంప్ తన పోస్టులో స్పష్టం చేశారు. భూమిలో లోతుగా పాతిపెట్టిన అణు ధూళిని తవ్వి తొలగించేందుకు ఇరాన్‌కు అమెరికా సహాయం చేస్తుందని తెలిపారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత కచ్చితమైన శాటిలైట్ నిఘాలో ఉందని, దాడి జరిగిన నాటి నుంచి అక్కడ ఏదీ మార్పు చెందలేదని పేర్కొన్నారు. తమ స్పేస్ ఫోర్స్ ఉపగ్రహాలు ఇరాన్ పై ఓ కన్నేసి ఉంచాయని వివరించారు. ఇరాన్‌తో టారిఫ్‌లు, ఆంక్షల ఉపశమనంపై తాము చర్చలు జరుపుతామని కూడా ట్రంప్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉన్న 15 డిమాండ్లలో చాలా వాటికి ఇప్పటికే అంగీకారం కుదిరిందని ఆయన తన పోస్టులో వివరించారు.



### వనపర్తిలో హరీష్ రావు సభకు
# అనుమతి రద్దు

- హైకోర్టుకు వెళతామన్నా మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):

కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనలో అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. పరిగి రైతుల పరామర్శకు వెళ్లి బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టు చేసిన సర్కార్.. వనపర్తిలో హరీశ్‌రావు బహిరంగ సభకు అనుమతులను రద్దు చేసింది. వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 100 రోజులుగా రైతులు దీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతుగా ఈ నెల 9వ తేదీన హరీశ్‌రావు బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ...మిగతా 2 లో...

### భవానీపూర్ లో మమత
# నామినేషన్...


- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
- నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి



కోల్‌కతా,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):

పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవి తంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీ ఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహిం చారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ...మిగతా 2 లో...


# వడ్డీ రేట్లు యధాతథం
### - ఆర్బీఐ గవర్నర్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీ రేట్లకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటును మార్చడం లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ...మిగతా 2 లో...

- కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు
- సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?

### మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు
# బహిరంగ లేఖ



హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):

కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. ...మిగతా 2 లో...

# భవానీపూర్ లో మమత నామినేషన్...

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

# వడ్డీ రేట్లు యథాతథం

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండవచ్చని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నాటికి ఆర్బీఐ వద్ద 696.1 బిలియన్ డాలర్ల ఫారెక్స్ నిల్వలు ఉన్నాయని వెల్లడించారు.కేంద్ర బ్యాంకు రెపో రేటును చివరిసారి గత సంవత్సరం డిసెంబర్‌లో సవరించింది. ఆ తర్వాత ఫిబ్రవరిలో నిర్వహించిన ద్వైమాసిక సమీక్షలో వడ్డీ రేటు యథాతథంగా కొనసాగించింది. ఆర్బీఐ గత సంవత్సరం వడ్డీ రేట్లను పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. జూన్ సమీక్షలో 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ, డిసెంబర్ నెలలో మరో పావు శాతం తగ్గించింది. దీంతో గత సంవత్సరం రెపో రేటు 1.25 శాతం మేర దిగి వచ్చింది.

## హరీష్‌కు వాటా దక్కక పోవడంతో...

# ఇప్పుడు విమర్శలా

మొదటిపేజీ తరువాయి

నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివా దాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకత వకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండి పడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## ఐదో రోజూ కొనసాగిన

# బుల్ రన్...

## భారీగా పెరిగిన సూచీలు

మొదటిపేజీ తరువాయి

టెక్నికల్ పరంగా చూస్తే, నిఫ్టీకి 23,700 - 23,600 జోన్ తక్షణ మద్దతు స్థాయిగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ స్థాయిని కోల్పోతే లాభాల స్వీకరణకు అవకాశం ఉందని, అదే సమయంలో ప్రస్తుత ర్యాలీ కొనసాగాలంటే 24,500 నిరోధక స్థాయిని కచ్చితంగా దాటాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ప్రధాన సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా పాల్గొన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 4.03 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 4.39 శాతం చొప్పున పెరిగాయి. రంగాల వారీగా నిఫ్టీ రియల్టీ, నిఫ్టీ ఆటో సూచీలు అత్యధిక లాభాలను నమోదు చేయగా, ఐటీ రంగం మాత్రం వెనుకబడింది. శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతు లభించింది.దేశీయంగా, ఏప్రిల్ ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం మార్కెట్లకు స్థిరత్వాన్ని ఇచ్చింది. రెపో రేటును 5.25 శాతంగా కొనసాగించాలని ద్రవ్య పరపతి కమిటీ నిర్ణయించింది. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో మార్కెట్లు లాభాల బాటలో పయనించాయి.

## మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు

# బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి

భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

# కాలుష్య కాసారంగా బంజారా లేక్

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి పరిశీలన

## చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్

**హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, ఎ÷-లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నాలాలు మూసివేసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మర్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. వరద కాలువలు ఆక్రమణలతో మూసివేతకు గురై వర్షాకాలంలో నీటిమునిగే ప్రమాదం ఉందని..ఆక్రమణదారులతో సమావేశమయ్యి స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు, కాలువలపై పూర్తి స్థాయి డేటా సేకరణకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు రంగనాథ్.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

## ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

## రూ.41,533.81 కోట్లు కేటాయింపు

## జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

**న్యూఢిల్లీ,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷ాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ ర్గి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల

# తరవాత ఫోకస్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

# జలవిహార్‌లో ఆర్వో ప్లాంట్ పేలుడు

## ఇద్దరికి గాయాలు...ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

జలవిహార్ లో ఆర్వో ఎ÷-లాంట్ పేలుడు ఘటన కలకలం రేపింది. నీటిని సరఫరా చేసే ఆర్వో ఎ÷-లాంట్ ఒక్కసారిగా బ్లాస్ట్ అవ్వడంతో భయాందోళనకు గురయ్యారు సందర్శకులు. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జలవిహార్ కు నీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్ పేలింది. ఈ ఘటనలో ఎ÷-లాంట్ దగ్గర పనిచేస్తున్న ఇద్దరు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు ధాటికి ఆర్వో ప్లాంట్ పరికరాలన్నీ తునాతునకలు అయ్యాయి. ఆర్వో ఫిల్టర్ లేదా కంప్రెషర్ లో అధిక ప్రెషర్ ఏర్పడడమే పేలుడుకు కారణమని భావిస్తున్నారు పోలీసులు. గాయపడిన ఇద్దరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.సమ్మర్ కావడంతో జలవిహార్ కు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటోంది... ఇలాంటి సమయంలో ప్రమాదం జరగడం పట్ల సందర్శకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే..ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

# తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

## ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు..మరో యువకుడు మృతి

**హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్)**

: ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళ్తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉమ్మడి నిజామాబాద్‌లో పులి సంచారం

## ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం

**నిజామాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డిలో పులి సంచరిస్తోంది. గేదెలు, ఆవులను మేపేందుకు పశువుల కాపరులు వెళ్లగా.. ఆయా ప్రాంతాల్లో పశువులపై పెద్దపులి ఒక్కసారిగా దాడి చేస్తోంది. ఆహారం కోసం వాటిని చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన పశువుల కాపరులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి దాన్ని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే అనంతరం బోను ద్వారా దాన్ని బంధిస్తామని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎవరూ భయపడవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు అధికారులు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు. వ్యవసాయ పనులకు వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లాలని తెలిపారు. పులిని పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని సమీప గ్రామల ప్రజలు సహకరించాలని కోరారు.

## వనపర్తిలో హరీష్ రావు సభకు

# అనుమతి రద్దు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు సభ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ అకస్మాత్తుగా గతంలో ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది. హరీశ్‌రావు సభకు అనుమతులు రద్దు చేయడంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టుకు వెళ్లి సభకు అనుమతులు తెచ్చుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతాంగం తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని తెలిపారు. తాము కేసులు, బెదిరింపులకు భయపడితే ఈ తెలంగాణ వచ్చేది కాదని స్పష్టం చేశారు.



# సంపాదకీయం


## ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్దంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# నేడు శౌర్య దినోత్సవం

## -సిఆర్పిఎఫ్ లోని వీర సైనికులకు నివాళులు అర్పించడానికే శౌర్య దినోత్సవం

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్) లోని వీర సైనికులకు నివాళులు అర్పించడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 9 ను ధైర్య దినోత్సవంగా (శౌర్య దినోత్సవం) జరుపుకుంటారు . ఈ సంవత్సరం (2026), సిఆర్పిఎఫ్ తన 62వ ధైర్య దినోత్సవాన్ని జరుపుకుంటోంది.




**సిఆర్పిఎఫ్ శౌర్య దినోత్సవ చరిత్ర:**

1965లో, పాకిస్తాన్ సైనికుల బృందం రాన్ ఆఫ్ కచ్ సమీపంలో కొంతమంది భారతీయ సైనికులపై దాడి చేసింది . ఈ ఆకస్మిక దాడి గురించి భారత సైనికులకు తెలియదు, ఎందుకంటే దాడి జరుగుతుందని వారికి తెలియదు.

ఈ దాడి సమయంలో, భావన రామ్ అనే సిఆర్పిఎఫ్ అధికారి సర్దార్ పోస్ట్ అనే స్థలాన్ని చొరబాటుదారుల నుండి ఒక పోరాటంలో కాపాడారు .

పాకిస్తాన్ సైనికులతో నేరుగా పోరాడిన ప్రత్యేక పోలీసు బృందం ఇదే మొదటిసారి, వారు విజయం సాధించారు. ఈ పోరాటంలో ఆరుగురు పోలీసు అధికారులు మరణించారు. వారి ధైర్యసాహసాలను గుర్తుచేసుకోవడానికి, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 9న మేము సిఆర్పిఎఫ్ ధైర్య దినోత్సవాన్ని జరుపుకుంటాము.

సర్దార్ పోస్ట్ వద్ద భారత దళాల రక్షణలో ఉన్న ప్రాంతాన్ని పాకిస్తాన్ సైన్యం స్వాధీనం చేసుకోవాలనుకుంది. అయితే అక్కడ 150 మంది సిఆర్పిఎఫ్ సైనికులు మాత్రమే ఉన్నారు. దాడి సమయంలో, పాకిస్తాన్ సైన్యం సంఖ్యాపరంగా పెద్దదిగా మరియు బలంగా ఉన్నప్పటికీ దాని లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది.


ఈ ప్రదేశంలో పాకిస్తాన్ సైన్యం సర్దార్ పోస్ట్‌ను స్వాధీనం చేసుకోవడానికి మూడుసార్లు ప్రయత్నించింది. కానీ సిఆర్పిఎఫ్ జవాన్లు అజేయమైన ధైర్యం మరియు చాకచక్యంతో వ్యవహరించి వారిని తిరిగి వెళ్ళేలా చేశారు.

సిఆర్పిఎఫ్ జరిపిన ఈ ప్రతీకార చర్యలో, 34 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు మరియు మరో నలుగురు పట్టుబడ్డారు. దురదృష్టవశాత్తు, ఈ యుద్ధంలో ఆరుగురు సిఆర్పిఎఫ్ సైనికులు కూడా అమరులయ్యారు.

2001లో భారత పార్లమెంటుపై దాడి చేసిన ఉగ్రవాదులతో సిఆర్పిఎఫ్ పోరాడి వారి ప్రణాళికలను భగ్నం చేయడంలో విజయం సాధించింది.

# నేడు కేంద్ర మాజీ మంత్రి టైగర్ ఆలె నరేంద్ర వర్థంతి

ఆలే నరేంద్ర అలియాస్ టైగర్ నరేంద్ర అంటే తెలంగాణ ప్రజలకు పరిచయం అవసరం లేని వ్యక్తి...ఆలె నరేంద్ర 1946, ఆగష్టు 21న హైదరాబాదులోని నారాయణగూడలో పుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. ఇంటి పేరు ఆలె బదులు అంతా టైగర్ నరేంద్ర అని పిలిచేవారు. స్థానికంగా హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బియస్సీ పూర్తిచేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్తగా పదిహేడేళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొని తీహార్ జైల్లో నెలపాటు శిక్షననుభవించారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18 నెలలపాటు జైల్లో ఉన్నారు. 1969-1972 వరకూ జన్‌సంఘ్‌కు ఫుల్‌టైమర్‌గా పని చేశారు. జనసంఘ్ జనతా పార్టీలో విలీనమైన తర్వాత 1980లో మొదటిసారిగా ఆ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగములో చెప్పుకోదగిన పాత్ర పోషించారు. నరేంద్ర 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ నుండి బయటికి వచ్చి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణ సాధన సమితి అనే ఒక రాజకీయ వేదికను ప్రారంభించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో తను స్థాపించన వేదికను కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. ప్రారంభం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన నరేంద్ర 1983 నుంచి 1994 మధ్యకాలంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికైనాడు. 1978లో ఖైరతాబాదు నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.జనార్ధనరెడ్డి చేతిలో కేవలం 659 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1980లో హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.ఎస్.నారాయణ చేతిలో పరాజయం పొందారు. 1983లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పి.ఉపేంద్ర పై గెలుపొంది శాసనసభలో అడుగుపెట్టారు. 1985లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీ చేసి కె.ప్రభాకరరావుపై గెలుపొందాడు. 1992లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపొంది మూడవసారి శాసనసభలో అడుగుపెట్టాడు. 1994లో తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణయాదవ్ పై ఓడిపోయాడు.1999లో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగారెడ్డిపై విజయం సాధించి తొలిసారి లోక్‌సభ సభ్యులైయ్యారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకొని అభిమానులచే టైగర్‌గా పిలుపించుకున్నాడు. ప్రత్యేక తెలంగాణా వాదంతో కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పార్టీలో చేరి ఆ పార్టీలో రెండో ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. 2004లో మళ్ళీ మెదక్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి భారతీయ జనతా పార్టీకు చెందిన పి.రామచంద్రారెడ్డిపై 1,23,756 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం లోక్‌సభలో అడుగుపెట్టడమే కాకుండా మే 23 న కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిపదవిని




పొందారు.నకిలీ వీసా కేసులో చిక్కుకొని ఏప్రిల్ 2007లో తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి బహిష్కృతుడై , ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (నరేంద్ర) అనే కొత్త పార్టీని స్థాపించాడు. ఆ పార్టీకి జనాదరణ లభించకపోవడంతో 2008 జనవరి 8న హైదరాబాదులో మాయావతి సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. అమెరికాతో అణుఒప్పందం విషయంలో వామపక్షాలు యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న పిదప జరిగిన పరిణామాలతో నరేంద్ర యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఆ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009 ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైయ్యాడు. అనంతర కాలంలో భారతీయ జనతా పార్టీలో చేరి పనిచేశాడు.అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి లోని కేర్ ఆసుపత్రిలో ఏప్రిల్ 9, 2014న మరణించారు.

# యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

## భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్)**

:ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ టీ, ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.55గా ఉంది.

# గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## -ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్






**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8(నేషనలిస్ట్ వాయిస్):**

గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.

మూడు దశలలో చేపట్టనున్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం దాసాంజనేయస్వామి మండపం చిత్రకూట మండపం దేవస్థానం కార్యాలయం తూర్పు ప్రసాద కౌంటర్లు మ్యూజియం అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి విషయంలో అన్ని చర్యలు తీసుకున్నాం..

భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరావు, దేవస్థానం డిఈ రవీంద్రనాథ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల నిర్వహణ

**ఏర్గట్ల, ఏప్రిల్ 8 (నేషనలిస్ట్ వాయిస్):**

ఏర్గట్ల మండల కేంద్రంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలకు రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోమా దేవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీలు వెంకయ్య గారి రవి, ఆడెపు గంగ ప్రసాద్, ఉపసర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెండ్ల రమేష్, (ఏఎంసీ) డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి, ఎండీ మునీర్, జుంగల గణేష్, జుంగల బాజన్న, రొక్కెడ సంజీవ్,రెబ్బసు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# సంఘ అభివృద్ధికి కృషి చేసిన వారికి సత్కారం...

**ఏర్గట్ల ఏప్రిల్ 8 నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సేవాభావంతో పనిచేసిన సభ్యులను సత్కరించారు. 2025-26 సంవత్సరానికి సంఘ అభివృద్ధికి కృషి చేసిన దొంపాలా ముత్తేన్న, జంబూక క్రాంతి, రాహుల్ శాంతలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో వారు అందించిన సహకారం సంఘానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. వారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చక్రి, నవీన్, రాము, సురేష్ సాగర్, శ్రీకాంత్, శేఖర్, సూరజ్, సుదీష్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

## -ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ విద్యార్థుల కాన్ వొకేషన్ వేడుకలు

## -తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి

**తూప్రాన్,ఏప్రిల్, 8. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు గా దేశం గర్వించేలా ఎదగాలని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ విద్యార్థుల కాన్ వొకేషన్ వేడుకల్లో తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి అన్నారు. మంగళవారం శివ శివాని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాన్ వొకేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల కష్టాన్ని, విజయానికి బాటలు వేసే ఒక కీలకమైన సందర్భం అని అన్నారు. ఇది జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలుపుతూ, స్ఫూర్తినిచ్చేలా ఉండాలి అని అన్నారు. ముఖ్యంగా ఇక్కడ చెప్పబడిన విజయం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, మరియు విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం మున్సిపల్ 16వార్డు కౌన్సిలర్ శ్రీమతి బొడ్డు జ్యోత్స్న వేణు మాట్లాడుతూ ఈరోజు తూప్రాన్ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ విద్యార్థుల జీవితంలో ఒక చిరస్మరణీయమైన రోజు అని అన్నారు. యాదాది పాటు విద్యా ప్రయాణానికి, కష్టానికి ప్రతిఫలం దక్కిన రోజు అని అన్నారు. ఒక గుర్తింపు కోసం ఇక్కడికి చేరుకోవడానికి విద్యార్థులు పడిన కష్టం, పరీక్షల ఒత్తిడి ఇవన్నీ ఈ క్షణంలో మర్చిపోయేలా చేస్తున్నాయి అని అన్నారు. ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ ఉపాధ్యాయులకు నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. మీరు కేవలం పాఠాలు మాత్రమే చెప్పలేదు, జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పారు అని టీచర్ల సేవలు కొనియాడారు. అనంతరం ప్రిన్స్ పాల్ సైనతు హుసేన్ మాట్లాడుతూ మా వెనుక నిలబడి మమ్మల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని అన్నారు. మీ త్యాగాలు, మీ ప్రేమ వల్లే మేము ఈరోజు ఈ స్థానంలో ఉన్నాము. ఇక్కడ మనం నేర్చుకున్నది కేవలం విద్యతో నే కాదు స్నేహం, బాధ్యత, మరియు నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అన్నారు. భవిష్యత్తులో మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కోవచ్చు, కానీ ఈ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో నేర్చుకున్న జ్ఞానం విద్యార్థులకు దారి చూపుతుంది అని తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ మాట్లాడుతూ కలలు కనండి, వాటిని నిజం చేసుకోవడానికి కృషి చేయండి. భయపడకండి, తప్పులు చేయడం సహజం, కానీ వాటి నుండి నేర్చుకుని ముందుకు సాగండి. అందరికీ భవిష్యత్తులో మంచి విజయం లభించాలని కోరుకుంటూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రామ లక్ష్మీ, శిరీష, మౌనిక, షకీలా, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కొక్కొండ సమతా కాశిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్



బొడ్డు జ్యోత్స్న వేణు మున్సిపల్ కౌన్సిలర్



తూప్రాన్ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ విద్యార్థుల కాన్ వొకేషన్ వేడుకలు

# పాడి గేదెల పథకం -- దరఖాస్తు గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు

**ఏప్రిల్ 8 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ :**

నిజామాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2025--26 వార్షిక ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న "రెండు పాడి గేదెల పెంపకం పథకం"కు దరఖాస్తు గడువును ఈ నెల 16వ తేదీ వరకు పొడిగించారు. ఈ విషయాన్ని సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు జే. శ్రీదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారు తమ దరఖాస్తులను సంబంధిత మున్సిపల్ లేదా మండల పరిషత్ కార్యాలయాలకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అవసరమైన అర్హతలు మరియు పత్రాలు: అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మీసేవ ద్వారా జారీ చేసిన కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు సమర్పించాలి. అదనంగా, కనీసం 10 గుంటల భూమి ఉండాలి. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు కూడా అవసరం. ఆసక్తి గల అభ్యర్థులు 16-ఏప్రిల్ -2026 లోపు tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఏర్గట్ల ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :**

ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం షెడ్యూల్డ్ కుల ముల సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు విద్యార్థుల గదులు వంటశాల భోజనశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టిందని విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం శుద్ధమైన త్రాగునీరు అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం త్రాగునీరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని వేసవి అయినందున త్రాగు నీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

## 10,000 జరిమానా విధింపు-ఎస్.ఐ 2 యాదగిరి.

**తూప్రాన్, ఏప్రిల్, 8. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తూప్రాన్ పట్టణంలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒకరికి కోర్టు రూ.10,000 జరిమానా విధించింది. పోలీసుల వివరాల ప్రకారం, చైతన్య అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో చిక్కుకున్నాడు. అతడిని బుధవారం మెదక్ మొబైల్ కోర్టులో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి రూ.10,000 జరిమానా విధించినట్లు తూప్రాన్ ఎస్ఐ-2 యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ యాదగిరి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు తరచుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



Yadagiri SI

# నూతన ఎస్సైకి బీఆర్ఎస్ నాయకుల సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్;తాండూర్**

తాండూర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే ప్రసాద్‌ను బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తాండూర్ మండల అధ్యక్షులు ఎస్ దత్తు మూర్తి, నాయకులు దత్తు దొర, ఎలుక రామచందర్, బోనగిరి చంద్రశేఖర్, పెరక రాజన్న, సాత్ బాబా, వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండి పోచమ్మ ఆలయం పున:ప్రతిష్టపాన

**కొడిమ్యాల, ఏప్రిల్ 9,నేషనలిస్ట్ వాయిస్**

కొడిమ్యాల మండల కేంద్రంలో పోచమ్మ ఆలయ పున: ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆలయం మొత్తం చలువ పందిళ్ళు వేశారు. ఆలయానికి సరిపడా నిధులు సేకరిస్తున్నారు.గురువారం నుండి ఆదివారం వరకు పెద్ద ఎత్తునప్రతిష్టాపన జరుగనున్నది.



# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8.**

కమాన్ పూర్ మండలం నాగారం ,రేపల్లెవాడ గ్రామాల్లో బుధవారం రోజున శ్రీదేవి భూదేవి సహిత బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య మిధున లగ్న శుభముహూర్తాన విగ్రహ ప్రతిష్టాపన భవనములు పూర్ణాహుతి నిర్వహించారు. మహిళలు భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న బొడ్రాయి ఉత్సవాలు అమ్మవార్ల ప్రతిష్టాపదలతో ముగిశాయి. అనంతరం అమ్మవార్లను పొలిమేర దాటించారు. అలాగే వేద పండితుల ఆధ్వర్యంలో హోమగుండం ఏర్పాటు చేసి దాన్ని కాల్చారు. దూర ప్రాంతాల నుండి తమ గ్రామమైన నాగారం గ్రామానికి వివిధ గ్రామాల్లో జీవిస్తున్న వారు వచ్చి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ వేడుకల్లో సర్పంచ్ పోనగంటి కుమార్, ఉప సర్పంచ్ వడ్లాల శ్రీనివాస్ తో పాటు భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం నుండి మళ్లీ పోచమ్మ కలుపు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. గురువారం రోజున బలి కార్యక్రమంతో పోచమ్మ కలుపు ఉత్సవాలు ముగియనున్నాయి.





# ఘనంగా బుడి బుడి అడుగుల చిన్నారుల కాన్ వొకేషన్ వేడుకలు

## -తూప్రాన్‌లో ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ కాన్వొకేషన్ వేడుకలు- మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి






**తూప్రాన్, ఏప్రిల్ 8: నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ఘనంగా బుడి బుడి అడుగుల చిన్నారుల కాన్ వొకేషన్ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి మాట్లాడుతూ నేటి చిన్నారులే రేపటి భారతదేశ భవిష్యత్ నిర్మాణ శిల్పులు అని, వారు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి దేశానికి గర్వకారణంగా నిలవాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శివ శివాని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ కాన్వొకేషన్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమతా కాశిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. విద్యార్థుల జీవితంలో కాన్వొకేషన్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇది వారి కృషి, పట్టుదల, మరియు గురువుల మార్గదర్శకత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భం కేవలం విజయోత్సవం మాత్రమే కాకుండా భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునే ప్రేరణాత్మక దశగా భావించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బొడ్డు జ్యోత్స్న వేణు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఈ రోజు చిరస్మరణీయ ఘట్టమని పేర్కొన్నారు. ఒక సంవత్సరం పాటు చేసిన కష్టానికి, పరీక్షల ఒత్తిడికి ఈ కాన్వొకేషన్ ఒక తియ్యని ఫలితమని తెలిపారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారు కేవలం పాఠాలు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యాలు కూడా నేర్పారని కొనియాడారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సైనతు హుసేన్






మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రేమ ప్రధాన కారణమని పేర్కొన్నారు. స్కూల్‌లో నేర్చుకున్న విలువలు---స్నేహం, బాధ్యత, నిర్ణయ సామర్థ్యం---విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తన సందేశంలో విద్యార్థులకు ప్రేరణనిస్తూ, "కలలు కనండి, వాటిని సాధించడానికి కష్టపడండి. తప్పులు చేయడాన్ని భయపడకండి---అవి విజయానికి మెట్లు" అని అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకొని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్లు రామ లక్ష్మీ, శిరీష, మౌనిక, షకీలా, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కాన్వొకేషన్ వేడుకలు విద్యార్థుల జీవితంలో కొత్త ఆరంభానికి నాంది పలుకుతూ, వారి భవిష్యత్తు ప్రయాణానికి ప్రేరణగా నిలిచాయి. చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి స్టేజ్‌పై సర్టిఫికెట్లు స్వీకరించిన వేళ, తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# తూప్రాన్‌లో ఘనంగా 17వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

## -కౌన్సిలర్ స్వప్న నాగరాజు గౌడ్ దంపతులకు విశేష సన్మానం-నాయకులు, ప్రజల శుభాకాంక్షల వెల్లువ

**తూప్రాన్, ఏప్రిల్ 8 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్ మరియు వారి భర్త నాగరాజు గౌడ్ దంపతుల 17వ వివాహ వార్షికోత్సవ వేడుకలు బుధవారం తూప్రాన్ పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగగా, ప్రాంతీయ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, అభిమానులు, బంధువులు, కార్యకర్తలు మరియు ప్రజలు తండోపతండాలుగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేక్ కట్ చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పూలదండలు, బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. కొందరు అభిమానులు ప్రత్యేకంగా బహుమతులు అందజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలు ఒక కుటుంబ వేడుకగా మాత్రమే కాకుండా, ప్రజలతో అనుబంధాన్ని ప్రతిబింబించే సామాజిక కార్యక్రమంగా మారాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కౌన్సిలర్ స్వప్న నాగరాజు గౌడ్ ప్రజాసేవలో చురుకుగా పనిచేస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. దంపతులు ఇలాగే ఆరోగ్యంగా, ఆనందంగా దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జంగంపేట రామకృష్ణయ్య గౌడ్, శంకరంపేట రాములు గౌడ్, ఆర్. బిక్షపతి గౌడ్, ఆర్. శ్రీశైలం గౌడ్, జనగంపట్ మహేష్ గౌడ్, ఆర్. మహేష్ గౌడ్, బి. సహదేవ్ గౌడ్, సి. మహేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ సిఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎం.డి ఉమర్, అజయ్, భాను, కమ్మరి శ్రీనివాస్ చారి తదితరులు హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తానికి ఈ వివాహ వార్షికోత్సవ వేడుకలు తూప్రాన్ పట్టణంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగి, నాయకులు--ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి ప్రతిబింబించాయి.







కౌన్సిలర్ స్వప్న నాగరాజు గౌడ్ దంపతుల 17వ వివాహ వేడుకలు

# ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ సహాయం అందుతుంది.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

**నేషనలిస్ట్ వాయిస్,గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 18 స్కూటీలు, 7 ల్యాప్‌టాప్‌లు, 1 ఆధునిక 5+ మొబైల్, 2 టాబ్‌లను పంపిణీ చేశారు. ఈ పరికరాలు వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించి, వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 203 మంది అంగన్వాడీ సిబ్బందికి 5G మొబైల్స్‌ను అందజేశారు. ఈ సాంకేతిక పరికరాల ద్వారా సేవలు వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందుతాయని తెలిపారు. ఇదే కార్యక్రమంలో స్థానిక 37వ డివిజన్‌కు చెందిన ఒక ఆయా సిబ్బందికి అంగన్వాడీగా పదోన్నతి కల్పించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ సహాయం అందిస్తూ, ముఖ్యంగా వికలాంగులు, మహిళా సిబ్బంది ఆత్మనిర్భరత సాధించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అంబేద్కర్ జయంతికి క్రికెట్ టోర్నమెంట్

సిద్దిపేట ఏప్రిల్ 8 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)

అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల పురస్కరించుకొని సిద్దిపేటలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, 37వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మల యాదగిరి మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ బొమ్మల ప్రవీణ్ , బుర్కా సందీప్, సాకి భార్గవ్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట ఏప్రిల్ 8 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)

రబీ (యాసంగి) సీజన్ 2025–26 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ రబీ సీజన్ 2025–26 వరి కొనుగోలు ఏర్పాట్లపై ఆర్డీవోలు, సివిల్ సప్లై, మెప్మా, డిఆర్డీఏ, తహసీల్దార్లు, డిసిఓ, డిఏఓ, డీఎం మార్కెటింగ్ తదితర అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు జిల్లాలో ఈ రబీ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఏపిఎం, మహిళ సమాఖ్య ఓపిఓలు, మార్కెటింగ్, అగ్రికల్చర్ అధికారులతో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలోని 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే



యంత్రాలు, తాలు తీసే యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్, వేయింగ్ మిషన్లు, కార్మికులు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు.మార్కెట్ గోదాముల్లో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలు కల్పించాలని, అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగించుకోవాలని డీఎం మార్కెటింగ్‌ను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై, డీఎం సివిల్ సప్లై మరియు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డి సివిల్ సప్లై తనూజ, డీఎం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన పూజల హరికృష్ణ

సిద్దిపేట ఏప్రిల్ 8 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)



సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో డీసీసీ నాయకులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప సేవ కార్యక్రమమని అన్నారు. సిద్దిపేటకు వివిధ ప్రాంతాల నుండి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, ముఖ్యంగా ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు ఎండలతో అలసటకు గురవుతున్నారని తెలిపారు. అలాంటి సమయంలో వారికి చల్లని తాగునీరు అందించి దాహార్తి తీర్చే ఉద్దేశంతో షాబుద్దీన్ ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మానవత్వం ఉన్న చోటే సేవా భావం కనిపిస్తుందని, ప్రజల పట్ల బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం కాంగ్రెస్ పార్టీ నాయకుల సంప్రదాయమని హరికృష్ణ తెలిపారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ చలివేంద్రం ద్వారా అనేక మంది ప్రయాణికులు లబ్ధి పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి కాలీముద్దీన్ అహ్మద్ డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి మేరుగు రాజు గ సీత బాలు, శ్రీనివాస్,అంబటి మహేష్ కృష్ణమూర్తి , చిన్నకోడూరు మండల ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్ రాకేష్,ఎండీ మజీద్ ఖాన్,ఎండీ రియాజ్,ఎండీ అహ్మద్,మొయిస్,బట్టల శ్రీను,పెరక యాదగిరి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

## - ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి






భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8(నేషనలిస్ట్ వాయిస్):

తాగునీరు వైద్యం మౌలిక వసతుల కల్పించే విషయంలో ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చేదని ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు చేసిందన్నారు. మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా వైద్య సేవలు విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత ఆహార నాణ్యత మరుగుదొడ్ల నిర్వహణ అంబులెన్స్ డయాలసిస్ సేవల విస్తరణ సికిల్ సెల్ అనీమియా హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.

జాతీయ రహదారులు ఆర్ అండ్ బి విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి..

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా వైద్య సేవలు విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ్యుల తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణకు కరపత్రాలు.

సిద్దిపేట ఏప్రిల్ 8 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)

తెలంగాణ దళిత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నిర్వహించబోయే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఉద్దేశించి కరపత్రాలను సిద్దిపేట లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల అధ్యక్షునిగా బెజ్జంకి అనిల్ ను నియమించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మహంకాళి నగేష్. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉప్పలేటి అనిల్. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎర్ర వినయ్. తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు ఉప్పలేటి శంకర్. కొండపాక మండల అధ్యక్షులు దబ్బెట అజయ్. చిన్నకోడూరు మండల అధ్యక్షులు బెజ్జంకి అనిల్. సంఘ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మహాత్మా జ్యోతి రావు ఫూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

## -సింగరేణి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8(నేషనలిస్ట్ వాయిస్):



మహాత్మా జ్యోతి రావు ఫూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకుందామని సింగరేణి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం పర్సనల్ ఛాంబర్ నందు బుధవారం మహాత్మా జ్యోతి రావు ఫూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్ల గురించి ఎస్సి ఎస్టి బిసి ఎంప్లాయీస్ నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ పర్సనల్ జివి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నిర్వహించే మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి వేడుకలను, 14వ తేదీన జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా బడ్జెట్ ను కేటాయించి ఏర్పాట్లను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలలో సింగరెణీయులందరూ పాల్గొని మహాత్మా జ్యోతి రావు ఫూలే, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎస్సి ఎస్టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీలు అంతోటి నాగేశ్వర్ రావు, జి.లింగమూర్తి, ఎస్టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీలు బి.నాగేశ్వర రావు, ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ లు డి.పంతులా, జి.రమేష్, ఎస్టి లైజన్ ఆఫీసర్ కే.హోతిరామ్, ఎస్సి లైజన్ ఆఫీసర్ డాక్టర్ మాలతి, బిసి లైజన్ ఆఫీసర్ వి.మురళి, బిసి అసోసియేషన్ చీఫ్ లైసన్ హరిశంకర్ రావు, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణరావు, బి.శివకేశవరావు, ముకుంద సత్యనారాయణ, జి.వెంకటేశ్వర్లు, కే.వి.ప్రకాష్, ఏ.భాస్కర్ రావు, ఎం.రాంబాబు ఇతర ఎస్సి ఎస్టి అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట





## ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి

## మూడు దశల్లో 160 కోట్లతో అభివృద్ధి పనులు

## క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడల వికాసానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతోపాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. లోకేశ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్ర ప్రదేశ్ కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ.20 కోట్లు.. అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.160 కోట్లను మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి మండిపల్లి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండి పడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభి వృద్ధికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావా ల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియా డారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధా నిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి ప్రాంతంతో పాటుగా విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగవుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కానుందని, స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు కానుందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని శివనాథ్ తెలిపారు. మహిళా క్రీడాకారులను మరింతగా ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందన్నారు. యువ కెరటాలైన అధికారులు జిల్లా యంత్రాంగంలో ఉండటం ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ పాత్ర అత్యంత కీలకమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. దాని అభివృద్ధి కోసం సుమారు 20 సార్లు స్టేడియానికి వెళ్లి సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ కోరినట్లుగా స్టేడియంలో ఓ బ్లాక్‌కు మహిళా క్రీడాకారిణి పేరు పెడతామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం రూపు రేఖలు మారిపోనున్నాయని చెప్పు కొచ్చారు శాప్ చైర్మన్. వచ్చే సంవత్సరం ఓ అంతర్జాతీయ క్రీడాకారుడిని స్టేడియానికి తీసుకువచ్చి కార్యక్రమం చేపడతామని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు.

# సింగరేణి వి.టి.సి సెంటర్‌లో నేత్రదానం పై అవగాహన సదస్సు

## నేత్రదానం మరణానంతరం కూడా వెలుగు పంచే మహత్తర సేవ: లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8.**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి వి.టి.సి సెంటర్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. సింగరేణి వి.టి.సి సెంటర్‌లో ఐటీఐ అప్రెంటిస్ ట్రైనింగ్ పొందుతున్న అభ్యర్థులకు నేత్రదానం ప్రాముఖ్యత, దాని ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ వెంట వెంకటరమణారెడ్డి గారు మాట్లాడుతూ, నేత్రదానం అత్యంత మహత్తరమైన దానం అని, మనం మరణానంతరం కూడా మరో వ్యక్తికి చూపు ఇవ్వగలిగే గొప్ప సేవ ఇదేనని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని, సమాజంలో అవగాహన పెంచడం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, సలహాదారు నూక రమేష్, అప్రెంటిస్ ట్రైనింగ్ సెంటర్ ఫ్యాకల్టీ సాంబయ్య గారు పాల్గొన్నారు. ట్రైనింగ్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# నర్సరీ పనులను పరిశీలించిన ఏపీ డి.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8.**



కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో నర్సరీ పనులను పరిశీలించిన ఉపాధి హామీ ఏపిడి సత్యనారాయణ పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులను గురించి గ్రామ సర్పంచ్ పల్లె మాధవి – నారాయణ ఆధ్వర్యంలో ఏపిడి సత్యనారాయణ గ్రామాన్ని సందర్శించి ఫారం పండ్లు, చెక్‌డ్యామ్‌లు, సొక్ పిట్స్, రోడ్ల అభివృద్ధి పనులు వృక్షారోపణ, మట్టి పనులు గ్రామ అభివృద్ధికి మరియు ఉపాధి కల్పనకు కీలకం అని కార్మికుల పరిస్థితి, రోజువారీ హాజరు కార్మికులకు పని దొరుకుతోందా లేదా, జాబ్ కార్డులు ఉన్నవారికి పనులు కల్పిస్తున్నారా, కూలీలకు సమయానికి చెల్లింపులు చేస్తున్నారా, బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయా, పూర్తి అయిన పనుల స్థితి పనుల నాణ్యత గురించి ఏపిఓ లావణ్య గారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జె.ఈ క్రిష్ణస్వామి, టి.ఏ సుమలత, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య పాల్గొన్నారు.

# హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

## తమిళనాడు జాలర్ల దుందుడుకు చర్యలను ఆపండి

## సిఎం చంద్రబాబుకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ లేఖ

**అమరావతి,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం హోం గార్డులు.. విధి నిర్వహణలో భాగంగా పోస్టింగ్ కారణంగా తమ సొంత ఊళ్లకు దూరంగా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చాలా మంది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సేవలందిస్తుండగా.. వారి కుటుంబాలు తెలంగాణలో నివసిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 200 మంది హోంగార్డులు ప్రస్తుతం ఏపీలో పని చేస్తున్నారని వివరించారు. అందువల్ల వారు తీవ్ర వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనితోపాటు నైతిక స్థైర్యాన్ని సైతం వారు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారికి న్యాయం చేయాలని సిఎంను కోరారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలోకి తమిళనాడుకు చెందిన జాలర్లు బోట్లు ద్వారా చొచ్చుకొచ్చి స్థానికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ రెండు సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ లేఖ ద్వారా తీసుకెళ్లారు. ఈ లేఖను ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ బుధవారం అమరావతిలో విడుదల చేశారు. పరస్పర ప్రాతిపదికన రాష్ట్రాల మధ్య బదిలీకి వీలు కల్పించడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హోం గార్డుల సమస్యలను పరిష్కరిం చడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దే విధంగా పొరుగున ఉన్న తమిళనాడులోని కడలూరు, కారేకల్‌కు చెందిన జాలర్లు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, బాపట్ల ప్రాంతాలకు వచ్చి స్థానిక మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ లేఖలో సీఎం చంద్రబాబుకు మాధవ్ వివరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఇప్పటికే పలు సంఘటనలు అక్కడ జరిగాయని తెలిపారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు స్పీడు బోట్లతో ఆంధ్ర తీర ప్రాంతంలో మత్స్య సంపదను దోచుకుంటున్నారని విమర్శిం చారు. ఏడాది మార్చిలో నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న తమిళనాడు జాలర్ల బోట్లను అక్కడ స్థానికులు నిర్భందించారని పీవీఎన్ మాధవ్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారుల తోడ్పాటుతో ఆ బోట్లను రాత్రికి రాత్రే విడుదల చేశారని చెప్పారు. తమిళనాడుకు చెందిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా ఆంధ్ర తీర ప్రాంతంలో సంచరిస్తూ స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న తమిళనాడు జాలర్లపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పీవీఎన్ మాధవ్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.



# రైల్వే పనులు చేస్తుండగా ప్రమాదం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

కాగజ్‌నగర్ పెద్దవాగు రైల్వే బ్రిడ్జి పనులు చేస్తుండగా కార్మికులకు ప్రమాదం జరిగింది. థర్డ్ లైన్ పనులు చేస్తూ కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. పనులు చేస్తూ ప్రమాదవశాత్తూ జారిపడి బాక్స్ బ్రిడ్జ్‌లో ఇద్దరు కార్మికులు ఇరుక్కుపోయారు. ఒకరిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు తోటి కార్మికులు. బ్రిడ్జి మధ్యలోనే మరొకరు ఇరుక్కుపోయారు. అతన్ని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆ కార్మికుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రమాదానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# తెలంగాణ భవన్ ముట్టడికి ఉద్యమకారుల జెఎసి యత్నం

## అడ్డుకున్న పోలీసుల..స్వల్ప ఉద్రిక్తత

**హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమకారులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను అక్కడికి తరలించారు పోలీసులు. పోలీసుల తీరుపై ఉద్యమకారుల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ఆందోళన చేశారు. ఉద్యమకారుల ఆందోళనతో తెలంగాణ భవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల రాళ్లదాడి

## గస్తీ పోలీసులు రావడంతో ముఠా పరార్

## ముఠాలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళలు

**హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

ఒడిశా, బిహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులు పారిపోయారు. ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు. కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గతరాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30 మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్యాంగ్‌ను పట్టుకు నేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు 30 మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేశారు. కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వారిని బిహార్, ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీ సులు అనుమానిస్తున్నారు. అరెస్టయిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ము కోవడానికి వచ్చామని చెబుతున్నారు. అయితే, అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని, వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30 మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధారణలో అనుమా నాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని సూచిం చారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

# గోవుల అక్రమరవాణాను అడ్డుకున్న వ్యక్తి

**హైదరాబాద్,ఏప్రిల్8( నేషనలిస్ట్ వాయిస్):**

గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంద మల్లమ్మ చౌరస్తా వద్ద ఈ సంఘటన జరిగింది. గోవులను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి వాటిని అడ్డుకోవడానికి యత్నించాడు. ఈ క్రమంలో గోవుల వాహనం వెంట వచ్చిన కారులోని దుండగులు అతనిపై దాడికి దిగారు. కత్తులు, కర్రలు, రాళ్లతో ప్రేమ్ కుమార్‌పై ఏడుగురు వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో ప్రేమ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. వారి నుంచి తప్పించుకుని గాయాలతో బయటపడిన బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. గోవుల అక్రమ రవాణా, దాడి ఘటనపై మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన ప్రేమ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

## -చిక్సిత కోసం రూ.2లక్షల75వేల ఎల్ఓసి అందజేత

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 08:**

మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సామల లత అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి రూ. 2లక్షల 75వేల ఎల్వోసి మంజూరు చేసి ఇప్పించారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు. 2లక్షల 75వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు సామల లత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# క్రీడాకారులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

## -మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 08:**

మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడలు ఆడుకునే క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మంథని జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మాచిడి రాజు గౌడ్ ,ఎల్లంకి వంశీధర్, పోతరవేన శ్రీలత క్రాంతి లను వారు సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కళాశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం వాకర్స్ తో పాటు మార్నింగ్ క్రికెట్ ఆడుకునే వారితో గ్రౌండ్ సందడిగా మారుతుందన్నారు. క్రికెట్ క్రీడ కూడా శరీరానికి మంచి వ్యాయామం ఇస్తుందని ప్రతిరోజు క్రికెట్ ఆడేవారు సంతోషంగా ఉంటారని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రౌండ్ ను శుభ్ర పరచడంతో పాటు క్రికెట్ పిచ్ పైన వాటర్ కొట్టించి శుభ్రపరుస్తామని తెలిపారు. మార్నింగ్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగం వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆకుల అజయ్, సహాయ కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోశాధికారి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కొండపర్తి నరేష్, సతీష్ కుమార్, రాజు తో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



# మంథని మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 08:**


మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంథని మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు , బడి మానేసిన పిల్లలు, అనాథ పిల్లలు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు. అదేవిధంగా మంథని మండలంలో బాలలహక్కులను పరిరక్షించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్చార్జ్ సబ్బీర్ పాషా,మంథని సిడిపిఓ పుష్పలత, ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, మండల వైద్యాధికారి డా. సిహెచ్ మాదవి, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, లేబర్ డిపార్ట్మెంట్ నుండి రాము , మండల గ్రామాల సర్పంచ్‌లు,డీసీపీయూ యూనిట్‌కు చెందిన శ్యామల, హరీష్ , శ్రావణ్, మండల సమైక్య అధ్యక్షురాలు కె శ్రీమతి పాల్గొన్నారు.




# స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు

## -నేడు ఆయన వర్ధంతి

చంద్ర రాజేశ్వరరావు భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామ్యవాదిగా, తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. రాజేశ్వరరావు తీరాంధ్ర ప్రాంతపు సంపన్న కమ్మ రైతు కుటుంబంలో జన్మించాడు. 28 సంవత్సరాలకు పైగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి 1992లో అనారోగ్యకారణాల వల్ల విరమించు కున్నాడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును -ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డు తో సోవియట్ యూనియన్, -ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్' అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయి. దేశ సమైక్యతను కాపాడడం కోసం బాబ్రీ మసీదు ను మ్యూజియంగా కాపాడాలని, రాజీ ఫార్ములా ప్రతిపాదించాడు. రాజేశ్వరరావు సంపన్న రైతు కుటుంబం నుండి వచ్చారు. అతను జూన్ 6, 1914 న భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం , కృష్ణా జిల్లా , మంగళపురం గ్రామంలో జన్మించాడు. అతను తన వైద్య విద్యను వారణాసిలోని బనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో, విశాఖపట్నంలోని వైద్య కళాశాలలో పొందాడు . అతను 1931 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా లో చేరాడు. ఆయన 1954, 1955లో ఆల్-ఇండియా కిసాన్ సభ (రైతుల లీగ్) ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. డిసెంబర్ 1964లో అతను జాతీయ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక య్యాడు. మానవతా వాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే చిన్న కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించేవాడు. కారుగానీ, కార్యదర్శిగాని లేకుండానే పని నిర్వహించారు ఢిల్లీ లో వేసవిలో ఉష్ణోగ్రత భరించ రానంత ఉన్నప్పటికీ కూలర్ కాని, ఎముకలు కొరికే చలి ఉన్నా హీటర్ కానీ వాడలేదు. పార్టీ క్యాంటీన్‌లో వాలంటీర్లతో కలిసే భోజనం చేసేవాడు. "నాకు ఆస్తిపాస్తులు లేవు. నేను ఎవరికీ ఏమీ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎవరి నుంచీ ఏమీ తీసుకోలేదు" అనేవాడు. పంచె కాలిపైకి కట్టి, నెత్తికి తలగుడ్డ చుట్టి గ్రామీణ ప్రజలతో కలిసిపోవడం ఆయన నైజం. గ్రాంథిక భాష వాడడు. ఎదుటివారు తన వైఖరిని, విధానాలను విమర్శించినా చాలా ఓపికతో వినేవాడు. మహిళలు సభలకు హాజరయ్యేందుకు




వీలుగా రాత్రి వేళల్లో సమావేశాలు పెట్టవద్దని సూచించేవాడు. హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళేవాడు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవాడు. రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ 1994 ఏప్రిల్ 9న మరణించాడు. ఆయన స్మారకార్థం హైదరాబాదు శివార్లలోని కొండాపూర్‌లో ఉన్న చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీశ్రీ 1947లో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న చంద్ర రాజేశ్వరరావును అనుసరించి ఎన్నికల సభల్లో పాల్గొనేవారు. ఈ సమయంలో చంద్ర రాజేశ్వరరావు నంద్యాల రాజకీయ సభలో శ్రీశ్రీని మొట్టమొదటి సారి మహాకవి అన్నారు, ఆ తర్వాత సాహిత్య లోకంలోనూ, సాధారణ ప్రజల్లోనూ కూడా శ్రీశ్రీకి మహాకవి అన్న బిరుదు స్థిరపడిపోయింది. ఆయన కుమారుడు చంద్ర చంద్రశేఖర్, మనవడు చంద్ర జైదీప్ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాల్లో ఉన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజేశ్వరరావు ఆ ఉద్యమ ధ్రువతారగా చిరస్మరణీయులు.

# ప్రణామం డే కే సెంటర్ లో వృద్ధులకు వైద్య పరీక్షలు





## -అవసరమైన మందులు అందజేత

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్**

ప్రణామం డే కే సెంటర్ మంథనిలో బుధవారం రోజున 90 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెద్ద పెల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల బృందం చే వందమంది వృద్ధులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపెల్లి జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ వేణుగోపాల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ డేకేర్ సెంటర్లో అనుబంధంగా మానసిక వికలాంగుల పాఠశాల తో పాటు ఫిజియోథెరపీ సెంటర్ ఏర్పాటు కు, మధ్యాహ్నము వృద్ధులకు త్వరలో భోజనము ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పిటి స్వామి, స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్ మేడగోని రాజమౌళి గౌడ్, సీనియర్ సిటిజెన్ పోరేడి వెంకట్ రెడ్డి లు పాల్గొని వృద్ధులకు ప్రతిరోజు పండగే అను కాన్సెప్ట్ తో వృద్ధులకు అల్పాహారం టి అందించారు.

# అభివృద్ధికి రాజకీయాలను అడ్డంపెట్టడం సరికాదు...

## ఎమ్మెల్యేను బదనం చేస్తున్న చోటామోటా కాంగ్రెస్ నాయకులు

## సిపిఐ నాయకురాలు కంచర్ల స్వర్ణలత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :08**

ఏళ్ల నాటి దళిత వీధులకు సిసి రోడ్లు పోయకుండా అభివృద్ధికి రాజకీయ రంగు పులుముతూ పదవులు ఉన్నాయన్న ధీమాతో ఇష్టాను సారంగా వ్యవహరించడం సరికాదని సిపిఐ నాయకురాలు, వార్డు సభ్యులు కంచర్ల స్వర్ణలత అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అమెర్ధ గ్రామపంచాయతీలో అధికార పార్టీలో ఓ చోటామోటా నాయకుడిగా చలామణి అవుతూ అభివృద్ధిలో గ్రామస్తుల ప్రమేయం లేకుండానే ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ 30 ఏళ్లనాడు ఏర్పడిన అంబేద్కర్ నగర్ గ్రామంలో ఉన్న మట్టి రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉంది.



కంచర్ల స్వర్ణ లత

గ్రామంలోని దళితవాడ వీధులను సిసి రోడ్లుగా వేసేందుకు ప్రతిపాదనలు చేస్తున్న సందర్భంలో సంబంధిత అధికారులకు ప్రపోజల్ చేస్తున్న విషయంలో గ్రామంలోని ప్రధాన రోడ్డైన దళితవాడ రోడ్లను వదిలి గత కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వ ప్రమేయం లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పరచుకున్న వారి వీధులకు సిసి రోడ్లకు ప్రతిపాదనలు పంపి అభివృద్ధికి రాజకీయరంగును పులుముతూ నిబద్ధత, నిస్వార్థంగా పనిచేస్తున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం పాయం వెంకటేశ్వర్లు ను అమేర్ధ పంచాయతీలో తామే నాయకులు మని చలామణి అవుతున్నవారు తప్పుదోవ పట్టిస్తూ బదనాం చేస్తున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. 2004లో బూర్గంపాడు నియోజకవర్గంలో పాయం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో ఆయన ఓ జెండా ఆవిష్కరణకు వచ్చిన తరుణంలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అభివృద్ధిలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు ఇక్కడ అమీర్ధ పంచాయతీలోని ఉప సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తితో పాటు ఆయనకు వంత పాడే కొందరు వ్యక్తులతో కలసి ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన ఇంటి ముందు సిసి రోడ్డు వేసుకొని మిగిలిన దళితుల బజార్లను గాలికి వదలడమే కాకుండా మిగిలిన ఆ రెండు రోడ్లు సిసి రోడ్లుగా చూడాలంటే మరో ఐదేళ్ల కాలం

2004లో అంబేద్కర్ నగర్ గ్రామములో ఓ జండా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పాయం



పడుతుందని సవాళ్లు చేయడం వారి సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తో పాటు సంబంధిత అధికారులు అంబేద్కర్ నగర్ లో జరుగుతున్న రాజకీయ కక్ష సాధింపులు ఇక్కడ నాయకులుగా చలామణి అవుతున్న వారి ఆగడాలపై దృష్టి చారించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులందరితో కలిసి ఆందోళన చేస్తామన్నారు.

# ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు

రామగిరి రజక సంఘం నాయకులు

అన్ని కుల సంఘాలు ఆత్మగౌరవంతో ఉండాలన్నదే మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్ష.. ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, మాజీ జెడ్పిటిసి గంటా రమణారెడ్డి

వ్యక్తులకు కాదు వ్యవస్థలకు పనిచేసే నాయకుడే మంత్రి శ్రీధర్ బాబు...తోట చంద్రయ్య

రజక సంఘాలకు స్థలాన్ని కేటాయించడం అభినందనీయం, ఆరెల్లి కొమురయ్య

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే శ్రీధర్ బాబు ధ్యేయం... ముస్త్యాల శ్రీనివాస్

చిన్న స్థాయి వ్యక్తులకు రాజకీయ అవకాశాలు కల్పించినా వ్యక్తి శ్రీధర్ బాబు .. కాటం సత్యం

మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలోనే సామాజిక న్యాయం జరుగుతుంది...

మోత్కూరి అవినాష్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి శ్రీధర్ బాబు .. ప్రవీణ్ నాయక్





**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8:** రామగిరి మండలం మండల కేంద్రం లోని సెంటినరీ కాలనీలో బుధవారం కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం కమాన్పూర్, రామగిరి ముత్తారం మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అధ్యక్షతన నిర్వహించి ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లా డారు... 2013 లో శ్రీధర్ బాబు నాయ కత్వంలో రజక కులస్తులకు రత్నాపూర్ శివారులోని రామ్ నగర్ లో మడేలేశ్వర స్వామి గుడి, దోబి ఘాట్ల కొరకు 8 గుంటల భూమి కేటాయించి ఇచ్చారని అన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల సింగరేణి సంస్థ అదేవిధంగా కొంత మంది ఈ స్థలం మాదని కొంత గడ బెడ జరిగిందని ఆయన అన్నారు. శ్రీధర్ బాబు, శ్రీను బాబు రజక బిడ్డ నైన నాకు మార్కెట్ కమిటీ ఇచ్చి గౌరవిం చారని, అదేవిధంగా మంథనిలో రజక కమ్యూనిటీ కోసం 25 లక్షల రూపా యలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలో రజ జాతి తల ఎత్తుకునే విధంగా, గర్వపడే విధంగా కోటి రూపాయల భూమిని ఇప్పించారని, ఈ సందర్భంగా రజకులం అందరం మంత్రి శ్రీధర్ బాబుకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈ రజకుల భూమి కోసం చాలామంది కాంగ్రెస్ నాయ కులు చాలా కృషి చేశారని వారికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు తున్నామని ఆయన అన్నారు. అలాగే ఇక్కడ ఉన్నటువంటి పెద్దమ్మ తల్లి గుడి గాని, వీర బ్రహ్మంగారి గుడి, అలాగే క్రిస్టియన్ సోదరుల చర్చికి గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేరే చోట శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేసి ముందు ముందు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ యొక్క స్థలాన్ని కేటాయించారని రజక జాతి మొత్తం శ్రీధర్ బాబు కు రుణపడి ఉంటదని ఆయన అన్నారు. కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమరెడ్డి మాట్లాడుతూ, అన్ని కుల సంఘాలు ఆత్మగౌరవంతో ఉండాలన్నదే ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆకాంక్ష అని అన్నారు. అదేవిధంగా ఈరోజు శ్రీధర్ బాబు ఆదేశాలతో రజకుల ఆరాధ్య దైవం మడేశ్వర స్వామి గుడి నిర్మాణం కొరకు ఈ భూమి కేటాయిం చడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. అదేవిధంగా కమాన్పూర్ మాజీ ఎంపీపీ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తి కోసం కాకుండా వ్యవస్థ కోసం పని చేస్తారని బడుగు బలహీన వర్గాలైన రజకులకు మాట ఇచ్చి తప్పకుండా నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా రజకులు కూడా శ్రీధర్ బాబుకు రాబోయే రోజులు అండగా నిలవాలని ఆయన కోరారు. అదేవిధంగా రామగిరి మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్ మాట్లాడుతూ, రజక సంఘానికి గుడి నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయి ంచడం అభినందించదగ్గ విషయమని అదేవిధంగా రజకుల అభివృద్ధి కొరకు మునుముందు కూడా సబ్సిడీ లోన్లు తదితర ఇక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు కూడా సహాయం చేస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా పన్నూరు మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే శ్రీధర్ బాబు ధ్యేయమని ఆయన అన్నారు. అలాగే ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించిన శ్రీధర్ బాబు మాట ఇచ్చాడంటే వెనుకకు వెళ్లే ప్రసక్తి లేదని దానికి ఉదాహరణ ఈ స్థలం కేటాయించడం అని ఆయన అన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ కాటం సత్యం మాట్లా డుతూ, చిన్న స్థాయి వ్యక్తులకు కూడా రాజకీయ అవకాశాలు కల్పించిన వ్యక్తి శ్రీధర్ బాబు అని అన్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరు అవినాష్ గౌడ్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలోనే సామా జిక న్యాయం జరుగుతుందని, మంథని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న టువంటి రాష్ట్రంలో ఒకే ఒక్క మంత్రి శ్రీధర్ బాబు అని ఆయన కొనియాడారు అదేవిధంగా ప్రవీణ్ నాయక్ మాట్లా డుతూ, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి శ్రీధర్ బాబు అని ఇలాంటి అభివృద్ధి ప్రదాత మంథని నుండి ప్రాతినిథ్యం వహించడం మంథని ప్రజల అదృష్టం అన్నారు. అదేవిధంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, మా గుడి నిర్మాణం కొరకు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీను బాబు ఆదేశాలతో కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కృషితో మూడున్నర సంవత్సరాలు కష్టపడి ఈ భూమి సాధించామని, మాకు సహకరి ంచిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రజక సంఘం నాయకులు దర్మల రాజయ్య, పున్నం సమ్మయ్య, కొత్తపల్లి రాజమల్లు, నల్లూరి లింగయ్య, మాదాసి శ్రీనివాస్, బండి రంజిత్ కుమార్, చెలికట్ల మల్లేష్, కొల్లూరి రాములు, దుర్శెట్టి రవి, ఉల్లెంగుల రాజయ్య, కొదురుపాక భీమయ్య, కుడిపాక ఐలయ్య, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జయంతి వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష:

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8.** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి, 14 వ తేదిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న జయంతి వేడుకలలో భాగంగా రామగుండం-3 ఓ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యం లో నిర్వహించబోయే వేడుకల ఏర్పాట్లపై బుధవారం జి.యం. కార్యాలయం నందు నిర్వాహక కమిటీ సభ్యులు, ఎస్.సి., ఎస్.టి., బి.సి, ఒబిసి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి వేడుకలకు అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వో టుజియం బి.వి.సత్య నారాయణ, అధికారులు బి.టి.మురళీ కృష్ణ, ఐలయ్య, సునీల్ ప్రసాద్, మనోజ్, షబ్బీరుద్దీన్, కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, ఎ.బాల అంకూస్, కిషన్ నాయక్, బిక్ష నాయక్, రాజేష్ కుమార్, రమేష్, రాజన్న, బి.సి, ఒబిసి ఉద్యోగుల సంఘం సభ్యులు నాగెల్లి సాంబయ్య, కిషన్, మహేందర్, బెల్లం శ్రీనివాస్, జి.శ్రీనివాస్, వివిధ గనుల సంక్షేమ అధికారులు, లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నరేందర్ రెడ్డి నోరు జాగర్త .

**హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 08(నేషనలిస్ట్ వాయిస్):** సిర్సాపల్లి ప్రజలు గొర్రెలు కాదు..వేస్ట్ టు ఎనర్జ్ ప్రాజెక్ట్ మంచిదైతే రేవంత్ రెడ్డి కాళ్ళ మొక్కి నీ కరీంనగర్ లో పెట్టుకో..సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి ప్రజా సంఘాల నాయకుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ హెచ్చరిక....హుజురాబాద్ ప్రాంతంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు సబ్బండ వర్గాలు ఏకమై సిర్సాపల్లి లో ఏర్పటు కాబోయే వేస్ట్ టు ఎనర్జ్ .డంపూయర్డ్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న ఈక్రమంలో కరీంనగర్ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు ప్రెస్ మీట్ పెట్టి ఈ ప్రాంతాల్లో జరుగుతున్న ఉద్యమానికి రాజకీయ రంగు పులుముతూ ఉద్యమానికి తనవంతు ప్రయత్నాలు చేస్తూ నిన్నటి రోజున ఈ అఖిలపక్ష కమిటీకి లోబడి నిరాహారదీక్ష చేసిన బి ఆర్ ఎస్ పార్టీ హుజురాబాద్ యం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి చెత్తరాజకీయలు చేస్తున్నాడుఅని అనడాన్ని ఈ డంపూయర్డ్ వ్యతిరేక కమిటీ తీవ్రంగా కండిస్తుందని కమిటీ సభ్యులు ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ అన్నారు. ఈ వెస్ట్ టు ఎనర్జ్ ప్రాజెక్టు మంచిదే అయితే సి యం రేవంత్ రెడ్డి కాళ్ళు మొక్కి కరీంనగర్ లోనే ఏర్పాటు చేసుకోవాలని అంతేకాని సిర్సాపల్లి లో ఏర్పాటు చేసి హుజురాబాద్ మండలాన్ని నాశనము చేయలనుకోడవడం ఏమిటని సమ్మయ్య ప్రశ్నించారు. ఈప్రాంతం పోరాటాల గడ్డ అని ఇక్కడి ప్రజల గురించి చులకనగా మాట్లాడితే తరిమి కొడతారని సమ్మయ్య అన్నారు...వెస్ట్ టు ఎనర్జ్ ప్రాజక్ట్ పై నరేందర్ రెడ్డి కి కొంచెం కూడ అవగాహ లేకుండా కూడా చైర్మెన్ ఎలా అయ్యాడో అర్థంకావడంలేదని జెర గూగుల్ తల్లిని సంప్రదించి ఆ ప్రాజెక్ట్ గురించి తెలుసుకోవాలని సమ్మయ్య సూచించారు..ఇకపై హుజురాబాద్ డంపూయర్డ్ వ్యతిరేక పోరాటం పై ఇక్కడి ప్రజల జీవించే కనిసహక్కు పై ఏ రాజకీయ పార్టీ నాయకుడు వ్యతిరేకంగా మాట్లాడిన రాజకీయంగానే బొంద పెడతామనిఈ సందర్భంగా సమ్మయ్య హెచ్చరించారు...



# దళితులను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -దళిత బంధు సాధన నేతల ఆగ్రహం

## -132 కుటుంబాలకు దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 08:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, దళితులను బీసీలను మైనారిటీ వర్గాలను వంచిస్తోందని దళిత బంధు సాధన సమితి నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంథని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావే శంలో వారు ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు ఊట్ల శ్రీను మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రకటించిన 'అంబేద్కర్ అభయహస్తం' పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే అధికా రంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలం గడిచినా ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదని ఆరోపించారు. మంథని నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అర్హులైన 132 కుటు ంబాలకు దళిత బంధు నిధులు మంజూ రైనా, వాటిని విడుదల చేయకుండా నిలిపివేశారని నేతలు ఆరోపించారు. కలెక్టర్ ఖాతాలో పడిన నిధులను కూడా విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నారని తక్షణమే ఆ నిధులను విడుదల చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో దళితుల కు అండగా ఉంటామని చెప్పి, అధికా రంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం సరికాదని నేతలు హెచ్చరించారు. తక్షణమే దళిత బంధు, అభయహస్తం పథకాల నిధులను విడుదల చేసి, అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరచి ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మంతెన లక్ష్మణ్, మంథని డివిజన్ దళిత సంఘం సీనియర్ నాయకులు,అవునూరి రాజలింగం, కమాన్‌పూర్ మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు, మంత్రి రాజబాబు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి తోటపల్లి రాజబాబు, దళిత బంధు మంథని డివిజన్ నాయకులు జూల రమేష్, మేకల వెంకటస్వామి, గువ్వల రాజు, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్ధికి సహకరించాలి

## -ఆర్జి-1 జిఎం కు వినతిపత్రం సమర్పించిన

## దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 08:** తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ ఆర్జి-1 జిఎం లలిత్ కుమార్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామపం చాయతీ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్, సీనియర్ నాయకులు కుడుదుల రవి, నరేష్ రావు లు ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలవతో సన్మానించి సత్కరించారు. జిఎం నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పలు విషయాలపైన చర్చించారు. దుబ్బపల్లి, చిల్లపల్లి గ్రామాలలో నిరుపేదలకు ఉపాధి హామీ పథకం లేనందున పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా పేద ప్రజలకు ఉపాధి నిమిత్తం సింగరేణి ప్లాంటేషన్ లో ఉపాధి పని చూపించగలరని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలించేందుకు సహకరించాలని తెలిపారు. గ్రామపంచాయతీ లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగం లేని నిరుద్యోగులకు విటిసి ఇవ్వడం కొరకు కృషి చేయాలని వారు తెలిపారు. గ్రామస్తులకు మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకున్నందుకు సహకరించాలని తెలిపారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత అయిన మహిళలకు నూతనంగా జీవనోపాధి పొందేందుకు సహకరించాలని వారు జీఎం తో కలిసి చర్చించారు.



# గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు

## రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8.** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం చలి వేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. గ్రామపంచాయతీ సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల సౌకర్యార్థం దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో ప్రధాన రహదారిలో మరొక చలివేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్,వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్,కలవేన రవి, స్థానిక నాయకులు కేక్కర్ల మోహన్,వట్టం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# డంప్ యార్డ్ సమస్యపై కలెక్టర్ తో చర్చించిన వొడితల ప్రణవ్...

## - ఇప్పటికే మంత్రులతో,మున్సిపల్ శాఖ అధికారులతో ఈ విషయంపై పలుమార్లు చర్చించిన ప్రణవ్.

**హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 08(నేషనలిస్ట్ వాయిస్):**

హుజూరాబాద్ పట్టణ శివారులోనీ సిర్సపల్లి ప్రాంతంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పై,జీవన ప్రమాణాలకు దూరంగా ఉండాలని,దాన్ని తరలించే విషయంపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో సుదీర్ఘంగా చర్చించారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం డంపింగ్ యార్డు వల్ల కలిగే నష్టాలను,పంటలకు తలెత్తే ఇబ్బందులను,రైతులకు కలిగే నష్టాలను,జనావాసాలకు దూరంగా ఉండాలని తెలిపారు.దీనిపై ఇప్పటికే మంత్రులను,మున్సిపల్ శాఖ అధికారులను కలిసి పూర్తి వివరాలు అందజేశామని,దీనిపై మరోసారి అధికారులతో చర్చించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన వారు పూర్తి నివేదిక తీసుకుంటానని తెలిపారు.



# మల్యాల పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ కిరణ్ కు ప్రశంస పత్రం అందజేసిన జడ్జి జిల్లా ఎస్ పి

**చొప్పదండి ఏప్రిల్ 8,నేషనలిస్ట్ వాయిస్**

జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసుల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పాటుపడుతూ, ఉత్తమ సేవలందించినందుకు గాను జగిత్యాల జిల్లా మల్యాల మండల పోలీస్ స్టేషన్ కు చెందిన కోర్టు కానిస్టేబుల్ అనసూరి కిరణ్ జిల్లా న్యాయస్థానం ఆవరణలో మంగళవారంశజరిగిన "సక్సెస్ మీట్" కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జి రత్న ప్రభావతి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, అంతేకాకుండా, లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో సేవలందించిన పలువురు ఎస్ఐ లు కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు (కోర్టు కానిస్టేబుల్) కు ప్రశంస పత్రాలు అందజేశారు.కాగా మల్యాల కానిస్టేబుల్ కిరణ్ కి ఎస్ ఐ ప్రశంస పత్రం పొందడం పట్ల మల్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.




# కొండగట్టు అంజనేయ స్వామి మిని దర్శించుకున్న ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

**చొప్పదండి ఏప్రిల్ 8,నేషనలిస్ట్ వాయిస్**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదోక్త మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థాన ఈఓ ఎస్. అంజనారెడ్డి శాలువా కప్పి సత్కరించి, స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ఆవిష్కరణలే సమాజ మార్పుకు తొలిమెట్టు

## రిజిస్ట్రార్ సతీష్ కుమార్

**కరీంనగర్ ఏప్రిల్ 08 (నేషనలిస్ట్ వాయిస్)**

ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల స్పెక్ట్రోస్కోపీ మరియు నానో మెటీరియల్స్ కార్యశాల ముగింపు సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెద్దపల్లి సతీష్ కుమార్ , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ సూక్ష్మ అధ్యయన విశ్లేషణలో ఇలాంటి కార్యశాల కార్యక్రమాల వలన విద్యార్థులలో సృజనాత్మక పెంపొంది నూతన ఆవిష్కరణలలో భాగం పంచుకోవాలని, యువత సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మారుతూ ఆవిష్కరణలను ఆకలింపు చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు వేయాలని తెలిపారు. ఈరోజు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ డి నాగరాజు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ వి నమ్రత, డాక్టర్ ఏ జయంతి, డాక్టర్ డి విజయ్ కుమార్ లు విస్తృత ఉపన్యాసం ద్వారా స్పెక్ట్రోస్కోపీ ఆవిష్కరణల గూర్చి క్లుప్తంగా వివరించారు.డిగ్రీ స్థాయిలోనే రెగ్యులర్ అకాడమిక్స్ కు, శాస్త్ర పరిశోధనలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యశాల రూపకల్పన చేసినట్లు రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ ఆర్ సంజీవ్ తెలిపారు, కార్యక్రమంలో ఉపన్యాసకులు టీ కరుణాకర్ ఏ శంకరయ్య పి రాజేష్ డాక్టర్ కే సునీత ఐ గోపి విద్యార్థులు పాల్గొన్నారు ఉత్తమ విద్యార్థులకు బహుమతులు,హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.






# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న పదిమంది బైండోవర్

**కరీంనగర్ రూరల్ మండలం 08(నేషనలిస్ట్ వాయిస్)**

ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన మానకొండూరు మండలం వెల్ది గ్రామానికి చెందిన తాళ్లపల్లి అజయ్ తాళ్లపల్లి అనిల్, వల్లంపహాడ్ గ్రామానికి చెందిన సంకూరి అనిల్ కుమార్, సంకూరి శ్రావణ్, బొజ్జం కుమార్ సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియాస్, గొల్లపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రాజశేఖర్, సైదం మహేష్, గున్నాల మల్లేష్, సెలివేరి శ్రీకాంత్ అను వారిపై కేసులు నమోదు చేసి వారి యొక్క ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులను కరీంనగర్ రూరల్ ఎమ్మార్వో గారి ముందు బైండోవర్ కొరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల పూచికత్తుపై హాజరు పరచడమైనది ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.




# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**నేషనలిస్ట్ వాయిస్,డిండి:**

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లను సిఐ బిసన్న మరియు ఎస్ఐ బాలకృష్ణ ఉమ్మడిగా కలిసి తన సిబ్బందితో మండల పరిధిలోని సమీప బాపన్ కుంట వద్ద పట్టుకున్నట్లు తెలిపారు.ఇసుక ట్రాక్టర్లకు ఎస్కార్ట్ లుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను సైతం పట్టుకుని సిజ్ చేసినట్లు సిఐ బిసన్న తెలిపారు.పట్టుబడిన ట్రాక్టర్లలో 2 జెత్య తండావి కాగా 2 ప్రతాప్ నగర్ అని గుర్తించి ట్రాక్టర్ డ్రైవర్ లపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.తదుపరి చర్యల నిమ్మితం మైనింగ్ శాఖ కు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు.



# కొలనూరులో సన్న బియ్యం పంపిణీ ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**



పెద్దపల్లి జిల్లా ఓదెల మండ లం కొలనూరు గ్రామంలో ప్రభుత్వం పేదలకు అందిస్తు న్న సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. రే షన్ దుకాణానికి చేరుకుని నిల్వలు, పంపిణీ విధానం, బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రాబోయే మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వలను స్థానిక డీలర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంపిణీ అవుతున్న బియ్యం పరిమాణం, నాణ్యతపై స్పష్టత తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన ప్రజలతో కూడా మాట్లాడి, వారికి సకాలంలో బియ్యం అందుతు న్నాయా... డీలర్ ఏమైనా ఇబ్బంది పెడుతున్నా డా.. అంటూ అడిగి తెలుసు కున్నారు. ప్రజల అభిప్రాయా లను తెలుసుకుని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాల ని అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ స్వయంగా కొంతమంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం అక్కడి వారికి ఆనందం వేసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజంగా అర్హులకు చేరాలని, ఎలాంటి అక్రమాలు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# ఎండిఆర్-టీబీ చికిత్సలో శస్త్రచికిత్స కీలకం

## వైద్య రంగంలో అధునాతన విధానాలు

## యశోద హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మంజునాథ్ బాలే

**కరీంనగర్ ఏప్రిల్ 08(నేషనలిస్ట్ వాయిస్)**

భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీడ్రగ్- రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (ఎండిఆర్-టీబీ) నివారణలో బహుళ విభాగాల సమన్వయం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు. బుధవారం యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?సాధారణ టీబీ మందులకు లొంగని వ్యాధిని ఎండిఆర్-టీబీ గా పరిగణిస్తారని, దీని చికిత్స అత్యంత క్లిష్టమైనదని వివరించారు. డ్రగ్ థెరపీ ఈ వ్యాధి చికిత్సకు పునాది అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఊపిరితిత్తుల భాగానికి వ్యాధి పరిమితమైనప్పుడు, నిరంతర ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు, ఊపిరితిత్తులు దెబ్బతిన్న సందర్భాల్లో శస్త్రచికిత్సను సిఫార్సు చేస్తామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి లోబెక్టమీ, సెగ్మెంటెక్టమీ వంటి అధునాతన విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధి నిర్వహణలో పల్మోనాలజిస్టులు, సర్జన్లు, మైక్రోబయాలజిస్టుల సమన్వయం రోగి ప్రాణాలను కాపాడుతుందని స్పష్టం చేశారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, మందుల వాడకంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విరామం ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనంతరం కరీంనగర్ కు చెందిన మహిళా కు యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ లో విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. అనంతరం మహిళా ఆమె తండ్రి యశోద హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




# రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ అభినందనలు

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**




ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ ప్రథమ అవార్డు అందు కున్నారు. అ లాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలో నే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. డయా గ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినం దుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి నాలుగో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులతో జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటె ంటెంట్‌ను, వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్, సాని టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇ దే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహిం చారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# డిమాండ్ల సాధనకు విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**

తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి దిగారు. పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం వద్ద బుధవారం విద్యుత్ ఆర్టిజన్, ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్, పీస్ రేటు కార్మికులకు జీఓ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డి మాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ సంస్థ స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆందోళనలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి, ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, ఆర్టిజన్ కార్మికులు ఎల్లయ్య, దాసరి కోటి, గొపతి తిరుపతి, ఆది కొండల్, జంబోజు భాస్కర్, రాపోలు సురేష్, కె.రఘు, ఎస్.ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




# భద్రగిరి మార్ట్‌లో ఆర్గానిక్ సరుకులపై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించాలి: ఐటీడీఏ అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :08**

భద్రగిరి మార్ట్‌లో ఆర్గానిక్ నిత్యవసర సరుకులు కొనుగోలు చేసే వినియోగదారులకు వాటి వివరాలు, ఉపయోగాలు పూర్తిగా తెలియజేయడం మేనేజర్ మరియు సిబ్బంది బాధ్యత అని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సూచించారు. బుధవారం ఉదయం ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి మార్ట్‌ను సందర్శించిన ఆయన, స్టాక్ ఎంట్రీలు, సరుకుల నిల్వలు, అమ్మకాల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన రైతులు సేంద్రియ పద్ధతుల్లో పండించిన వ్యవసాయ ఉత్పత్తులు, ఎస్‌హెచ్‌జీ మహిళలు తయారు చేసే నిత్యవసర సరుకులు నాణ్యతతో వినియోగదారులకు అందించాలన్నారు. ఆర్డర్ మేరకు సరఫరా అయ్యే సరుకులను వెంటనే నాణ్యత పరీక్షించి, స్టాక్ నమోదు చేసి, సరిగ్గా ప్యాకింగ్ చేసి విక్రయానికి సిద్ధం చేయాలని సూచించారు. ఎంఆర్‌పీ ధరలకే విక్రయాలు జరగాలని, వినియోగదారులు కొత్త ఆర్గానిక్ లేదా పోషకాహార ఉత్పత్తుల గురించి అడిగితే వివరాలు సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, జీసీసీ మేనేజర్ జయరాజ్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, మార్ట్ మేనేజర్ భార్గవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# సర్పంచులకు సన్మానం.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 8.**

కమాన్ పూర్ మండలంలోని పలువురు సర్పంచులకు బొడ్రాయి కమిటీ వారు బుధవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని నాగారం గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న బొడ్రాయి ఉత్సవాలకు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సిద్ది పల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, పెంచికల్పేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ లను కమిటీ వారు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ పొన్నగంటి కుమార్ తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నాణ్యత పరీక్షించి, స్టాక్ నమోదు చేసి, సరిగ్గా ప్యాకింగ్ చేసి విక్రయానికి సిద్ధం చేయాలని సూచించారు. ఎంఆర్‌పీ ధరలకే విక్రయాలు జరగాలని, వినియోగదారులు కొత్త ఆర్గానిక్ లేదా పోషకాహార ఉత్పత్తుల గురించి అడిగితే వివరాలు సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, జీసీసీ మేనేజర్ జయరాజ్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, మార్ట్ మేనేజర్ భార్గవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో స్వయం రెస్టారెంట్ --బాంకెట్ హాల్ ఘన ప్రారంభం






**యువ పారిశ్రామికవేత్తలు ఇటువంటి వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయం**

**ప్రజలకు నాణ్యమైన సేవలు అందించండి**

**చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కరీంనగర్ ఏప్రిల్ 08(నేషనలిస్ట్ వాయిస్)**

కరీంనగర్ నగరంలోని డిమార్ట్ రోడ్‌లో, ఈ ఎన్ గార్డెన్స్ ఎదురుగా నిర్మితమైన స్వయం రెస్టారెంట్, బాంకెట్ హాల్, గదుల సముదాయాన్ని బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, డిప్యూటీ



మేయర్ యాదగిరి సునీల్ రావు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కరీంనగర్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆధునిక సదుపాయాలతో కూడిన రెస్టారెంట్లు, బాంకెట్ హాళ్లు అవసరం పెరుగుతున్నాయని తెలిపారు. స్వయం రెస్టారెంట్ వంటి సముదాయాలు ప్రజలకు మంచి వాతావరణంలో సేవలు అందించడమే కాకుండా, నగర అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు ఇలాంటి వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త జైపాల్ రెడ్డి, ఎసిపి వెంకటస్వామి సిఐ తిరుమల్ స్థానిక కార్పొరేటర్లు ఒంటెల సత్యనారాయణ రెడ్డి, గుమ్మడి రాజ్ కుమార్, రమణారెడ్డి, బండారి వేణు పాల్గొన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు మడ్లపల్లి సాయి కృష్ణ, బూస సాయిశ్రవణ్ , అన్నిండ్ల ఉత్తేజ్ చేకుర్తి సురేందర్, సజ్జనపు సాయికుమార్ అతిథులను ఆహ్వానించి ఏర్పాట్లు చేశారు. అలాగే నాయకులు పొన్నం సత్యం, కృష్ణ గౌడ్, వెల్చాల తిరుమల్ రావు, మడ్లపల్లి శ్రీనివాస్, పడిదపల్లి కిషన్, రేండ్ల రాజిరెడ్డి, రామిడి రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులు సముదాయంలోని సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష






**-- ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామ్ రెడ్డి.**

**తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

**-- మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :08**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించబడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు




చేయాలని స్పష్టంగా సూచించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా మరియు పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్ అ బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ మూవీ పేరు రాకా !
# టైటిల్ రిలీజ్ చేసిన చిత్ర బృందం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ అందింది. తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ చేయబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'రాకా' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన పోస్టర్‌లో అల్లు అర్జున్ మునుపెన్నడూ చూడని విభిన్నమైన అవతారంలో కనిపిస్తున్నారు. గుండుతో, కళ్లకు కాటుక పెట్టుకుని, ఒంటిపై వింత ఆకృతులతో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఆయన ఏదో 'వేర్-బీస్ట్' (జంతువుగా మారే మనిషి) తరహా పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. 'జవాన్' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. ఆమె ఈ చిత్రంలో ఒక వీరనారి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సుమారు 800 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో, అత్యాధునిక ÷ఎఈచీ హంగులతో రూపొందుతోంది. హాలీవుడ్ టెక్నీషియన్లు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం సహా 7 భాషల్లో 2027 వేసవిలో విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. 'విజన్ బియాండ్ లిమిట్స్' హద్దులు లేని ఊహ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# ఎన్టీఆర్, నీల్ మూవీ షూటింగ్ రద్దు ర్యూమర్స్

## వదంతులను తోసిపుచ్చిన చిత్ర బృదం

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. ఈ సినిమా షూటింగ్ రద్దు అయిందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ లుక్ విషయంలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో షూటింగ్ వాయిదా వేశారని టాక్ వినిపించింది. తాజాగా ఈ వార్తలపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'సినిమాలో హీరో లుక్, దీని షెడ్యూల్ రద్దు అంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఈ సినిమా షూటింగ్ ప్లాన్ ప్రకారమే ముందుకుసాగుతోంది. ప్రస్తుతం ప్రిపరేషన్ గ్యాప్ తీసుకున్నారంతే. దయచేసి ఎవరూ ఈ ప్రాజెక్ట్‌పై రూమర్స్ సృష్టించొద్దు. అనధికారిక సమాచారాన్ని షేర్ చేయొద్దు. ఏమైనా మార్పులు ఉంటే మేమే తెలియజేస్తాం' అని పేర్కొన్నారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తోన్న చిత్రమిది. 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.



# పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న బైకర

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'బైకర్' బాక్సాఫీస్ వద్ద అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన ఐదు రోజుల్లోనే ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచే స్థాయిలో వసూళు రాబడుతోంది. సాధారణంగా ఏ సినిమా అయినా వీక్‌డేస్‌లో కలెక్షన్లు తగ్గుముఖం పడతాయి. కానీ 'బైకర్' విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. రోజు రోజుకూ ఈ సినిమా పుంజుకుంటూ ముందుకు దూసుకెళ్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల నుంచి వస్తున్న పాజిటివ్ మౌత్ టాక్ ఈ చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారింది.ఆన్‌లైన్ బుకింగ్స్ కూడా ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. సోమవారం రోజు బుక్‌మైషోలో సుమారు 15.6 వేల టిక్కెట్లు అమ్ముడవ్వగా, మంగళవారం ఈ సంఖ్య 17.2 వేలకు పెరగడం విశేషం. భారీ పోటీ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ స్పోర్ట్స్ డ్రామాపై చూపిస్తున్న ఆసక్తి సినిమా విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించింది. సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. అలాగే అతుల్ కుల్కర్ణి కూడా తన నటనతో ఆకట్టుకున్నారు. ఇక సంగీత దర్శకుడు జిబ్రాన్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకు మరింత బలం చేకూర్చింది. ముఖ్యంగా రేసింగ్ సీక్వెన్స్‌లలో ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెడుతోందని సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కొత్త కాన్సెప్ట్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎలిమెంట్స్ కలగలిపిన 'బైకర్' ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటూ బాక్సాఫీస్ వద్ద విజయపథంలో దూసుకుపోతోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా మరింత భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# లవ్ ఇన్సూరెన్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్

## స్టేజ్‌పై దర్శకుడికి భార్య నయన్ సర్‌ప్రైజ్

విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా రూపొందింది. ఈ చిత్రాన్ని నయనతార తన బ్యానర్‌పై నిర్మించడం విశేషం. ఇటీవల ఈ సినిమా తమిళ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో దర్శకుడు విఘ్నేష్ శివన్ మాట్లాడుతుండగా, అనూహ్యంగా నయనతార స్టేజిపైకి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సడన్ ఎంట్రీతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తన భార్యను స్టేజిపై చూసిన విఘ్నేష్ భావోద్వేగానికి గురయ్యాడు. కళ్లలో నీళ్లు తెచ్చుకున్న ఆయనను నయనతార దగ్గరికి వెళ్లి కౌగలించుకొని ఓదార్చింది. ఈ సన్నివేశం అక్కడున్నవారినే కాదు, అందరిని కూడా కదిలించింది. నయనతార తన భర్తకు ఇచ్చిన భావోద్వేగ మద్దతు చూసి ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'రియల్ లైఫ్‌లో నిజమైన భాగస్వామ్యం ఇదే' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా రూపొందిన చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏప్రిల్ 10న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాబోతోంది. ప్రమోషన్స్ లో భాగంగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న విఘ్నేష్.. ధనుష్ గురించి మాట్లాడుతూ..'ధనుష్ సార్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన్ని ఎప్పుడూ గొప్పగానే చూస్తాను. జులై 28 ఆయన బర్త్ డే. అది మా మా నాన్న చనిపోయిన రోజు. దాని వల్ల ధనుష్ లో నేను నా తండ్రిని చూసుకున్నట్లు ఫీల్ అవుతాను. ఆయన మీద అంత ప్రేమ ఉంది' అని అన్నారు.




# దురంధర్-2 విజయంపై స్పందించని దీపిక

## విమర్శకులకు ఘాటు సమాధానం ఇచ్చి నటి

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అయితే, ఈ సినిమా విజయంపై రణ్‌వీర్ భార్య, నటి దీపికా పదుకొణె ఇప్పటివరకూ స్పందించకపోవడంపై విమర్శలు ఎదురయ్యాయి. తాజాగా ఈ ట్రోల్స్‌పై ఆమె తనశైలిలో సమాధానమిచ్చారు. ఒక ఇన్‌స్టా పేజ్‌లో 'దీపికా తన భర్త సినిమాను ఎందుకు చూడడం లేదు. దాని గురించి ఎందుకు మాట్లాడట్లేదు' అని పెట్టిన పోస్ట్‌పై ఆమె స్పందిస్తూ.. 'మీ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం మీకు తెలీదు. ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరిని విమర్శించాలి' అంటూ వ్యంగ్యంగా కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడం లేదని అనుకోవడం సరికాదని ఆమె ఈ రిప్లైతో స్పష్టంచేశారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో రూ.1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. రణ్‌వీర్‌తో పాటు ఆర్.మాధవన్, అక్షయ్‌ఖన్నా వంటి స్టార్స్ నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656